క్లుప్తంగా

విద్యార్థినులకు అభినందన



విద్యార్థినులను అభినందిస్తున్న ఆదినాయుడు తదితరులు

మెళియాపుట్టి: పెద్దమడి ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో స్కూల్‌కు గుర్తింపు తెచ్చారని మండల ఉపాధ్యక్షుడు ఆదినాయుడు అన్నారు. గేదెల నిఖిత, సవర అను పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాలలో వారిని సత్కరించి అభినందించారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి వై జగన్‌మోహన్‌రెడ్డి నుంచి గేదెల నిఖిత అవార్డు అందుకోవడం సంతోషకరమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సర్పంచ్ ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా కుష్టు సర్వే



మాట్లాడుతున్న డాక్టర్ పావని

బూర్జ: ఈ నెల 26 నుంచి జూలై 16వ తేదీ వరకు కుష్టువ్యాధి సర్వేను పక్కాగా చేపట్టాలని బూర్జ పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఐ.పావని అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎల్‌సీడీసీ కార్యక్రమంలో భాగంగా వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు, పురుష వలంటీర్లతో ఒక్కరోజు శిక్షణ శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోజుకి 20 ఇళ్ల చొప్పున సర్వే చేయాలన్నారు. వివరాలు ప్రత్యేకంగా కేటాయించిన యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ జి.రాజశేఖర్, సీహెచ్‌ఓ కె.అప్పలస్వామి, హెల్త్ సూపర్‌వైజర్లు లఖినాన సరోజిని, తేజారావు పాల్గొన్నారు.

సత్వరమే అర్జీల పరిష్కారం



సమీక్షలో పాల్గొన్న అధికారులు

సారవకోట: జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చే అర్జీలు సత్వరమే పరిష్కరించాలని మండల ప్రత్యేకాధికారి వి.జయరాజ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందితో జగనన్నకు చెబుదాం అర్జీలపై శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చిన అర్జీలకు సంతృప్తికరమైన సమాధానం ఇచ్చేటట్లు చూడాలని సూచించారు. ఎంపీడీవో విశ్వేశ్వరరావు ఉన్నారు.

భూముల రీసర్వేతో శాశ్వత పరిష్కారం



మాట్లాడుతున్న తహసీల్దార్ రమణారావు

బూర్జ: భూముల రీసర్వేతోనే శాశ్వతంగా ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ ఎస్.రమణారావు అన్నారు. తుడ్డలి గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా రైతులతో శుక్రవారం గ్రామ సభ, సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భూముల సర్వేతో చేకూరనున్న ప్రయోజనాలు వివరించారు. సర్వేకు రైతుల సహకరించాలన్నారు. ఎంపీడీవో ఎం.రవీంద్రబాబు పాల్గొన్నారు.

ముమ్మరంగా 'నేతన్న నేస్తం' సర్వే



బుడితిలో చేనేత కార్మికురాలు వేలిముద్ర సేకరిస్తున్న సచివాలయ సిబ్బంది

సారవకోట: చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం నిలుస్తోంది. వీరికి ఆర్థికంగా చేయూతనిస్తోంది. ఇందులో భాగంగా వీరి కోసం 'నేతన్న నేస్తం' పథకాన్ని అమలు చేస్తోంది. త్వరలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించనున్నారు. ఇందులో భాగంగా సచివాలయ సిబ్బంది ముమ్మరంగా సర్వే నిర్వహిస్తున్నారు. బుడితి, అవలింగి, బీడిపూడి, కిడిమి గ్రామాలలోని సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. గతంలో నేతన్న నేస్తం పథకం వర్తించిన వారితోపాటు కొత్తగా అర్హులు ఎవరైనా ఉంటే వారిని జాబితాలో చేరుస్తున్నారు. స్థానిక రామలింగేశ్వర చేనేత సంఘం అధ్యక్షుడు జాడ లక్ష్మణరావు ఆధ్వర్యంలో సర్వే చేపడుతున్నారు.

'జగనన్న సురక్ష'లో భాగస్వాములవ్వండి

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మాట్లాడుతున్న కృష్ణదాస్



ఎల్.ఎన్.పేట: కార్యక్రమంలో పాల్గొన్న రామారావు తదితరులు

నరసన్నపేట: అర్హత గల ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు భాగస్వాములు కావాలని నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపు నిచ్చారు. నరసన్నపేటలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజకీయాలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తోందన్నారు. అర్హులై ఉండి సంక్షమ పథకాలు అందకుండా ఎవరైనా తప్పిపోయినట్లు ఉంటే వారికి పథకాలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకున్నట్టు చెప్పారు. దీన్ని వలంటీర్లు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు గమనించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం.. వారి అవసరాలు, అర్హత ఉండీ పథకాలు అందలేదా అనేది వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పరిశీలించి అలాంటి వాళ్లు ఉంటే జాబితా సిద్ధం చేయాలన్నారు. ఈ ప్రక్రియ పటిష్టంగా, పగడ్బందీగా నిర్వహించాలన్నారు. జూలై ఒకటి నుంచి సచివాలయాల వారీగా అధికారులు వచ్చి వలంటీర్లు గుర్తించిన లబ్ధిదారుల వివరాలు పరిశీలించి వారికి పథకాలు అందించనున్నారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు.

జగనన్న సురక్షతో మెరుగైన సేవలు

ఎల్.ఎన్.పేట: జగనన్న సురక్ష కార్యక్రమలో ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండా లబ్ధిదారులకు అవసరమయ్యే సేవలను ఉచితంగా అందజేయనున్నట్టు మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, జెడ్పీటీసీ సభ్యుడు కిలారి త్రినాథులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జగనన్న సురక్ష సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. తహసీల్దారు ఆర్.అప్పలరాజు, ఎంపీడీవో ఆర్.కాశీప్రసాద్, ఈవోపీఆర్డీ జి.శ్యామలాదేవి, డాక్టర్ ఎ.లక్ష్మీదీప్, డాక్టర్ పి.ప్రియాంక, పశువైద్యాధికారి డాక్టర్ జి.కవిత, హౌసింగ్ ఏఈ రమేష్, ఏపీఎం రవిరాజు పాల్ పాల్గొన్నారు



సరుబుజ్జిలి: సమావేశంలో పాల్గొన్న సచివాలయం ఉద్యోగులు



హిరమండలంలో సీఎం జగన్ ప్రత్యక్ష ప్రచారాన్ని వీక్షిస్తున్న అధికారులు, నాయకులు

విజయవంతంగా 'జగనన్న సురక్ష': ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: సీఎం జగన్ ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి తదితరులు

పాతపట్నం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా నిర్వహించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో శుక్రవారం ప్రారంభించగా.. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నెల రోజుల పాటు సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న సురక్ష ద్వారా కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ, బియ్యం కార్డుతో పాటు 11 రకాల సర్టిఫికెట్లను జారీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. లబ్ధిదారుడు సంతృప్తి చెందేలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.రవిచంద్ర, ఎంపీడీవో జయంత్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్, డీటీ ప్రసాద్, ఈవోపీఆర్డీ ప్రసాద్ పండా, ఐసీడీఎస్ పీవో ప్రమిలారాణి, ఎంపీపీ దొర సావిత్రమ్మ, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు కె.అర్జునుడు, తాతయ్యలు, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు జి.అప్పన్న, దేవాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.చంద్రయ్య, మండల నాయకులు కె.లక్ష్మీనారాయణ, పనుకు మోహన్, ప్రహల్లాద్ పుల్లాయ్, ఎస్.శ్రీనివాసరావు, అమర ఉషా, మద్దు సుగుణకుమారి, టి.ప్రవీన్ పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయంతం చేయాలని మండల సచివాలయాల కోఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్ కోరారు. కొండవలస సచివాలయంలో ఉద్యోగులతో అవగాహనా సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటిని వలంటీర్లు సందర్శించి సమస్యలను గుర్తించాలని సూచించారు. వైస్ ఎంపీపీ లావేటి అనిల్‌కుమార్, స్థానిక, పెద్దపాలెం సర్పంచ్‌లు లావేటి విశ్వేశ్వరరావు, గురువులు నాయుడు పాల్గొన్నారు.

హిరమండలం: సమస్యల సత్వర పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని ఎంపీడీవో బి.శైలజ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించిన కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యలయలం, సచివాలయాల్లో ప్రత్యక్ష ప్రచారం ద్వారా వీక్షించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు టి.తిరుపతిరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ డి.సుందరమ్మ, ఉప సర్పంచ్ బాలరాజు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణలో కడపలవానిగెడ్డ!



గెడ్డను ఆనుకొని తాటిదుంగలు వేసిన దృశ్యం

ఎల్.ఎన్.పేట: దబ్బపాడు రెవెన్యూ పరిధిలోని కడపలవాని గెడ్డ ఆక్రమణకు గురవుతోందని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గెడ్డకు తూర్పు భాగంలో ఉన్న దబ్బపాడు గ్రామానికి చెందిన కొందరు రైతులు తాటి దుంగలు వేసి ఆక్రమణలకు పాల్పడ్డారని రైతులు ఆరోపించారు. తురకపేట–దబ్బపాడు ప్రధాన రహదారి నుంచి వంశధార నది వరకు సుమారు మూడు కిలోమీటర్ల పొడవున కడపలవాని గెడ్డ ఉంది. గెడ్డలో దబ్బపాడు గ్రామానికి చెందిన ఓ రైతు కొయ్యిలు పాతి, తాటి దుంగలు వేసి మట్టితో గట్టుకట్టి ఆక్రమణలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఆక్రమణ విషయాన్ని సర్వేయర్ ఉమామహేశ్వరరావు వద్ద ప్రస్తావించగా సమగ్ర సర్వే అనంతరం ఆక్రమణలు గుర్తించి కొలతరాళ్లు పాతుతామని చెప్పారు.

కరగాం మాజీ సర్పంచ్ మృతికి సంతాపం



పాగోటి లక్ష్మణరావు (ఫైల్)

నరసన్నపేట: కరగాం గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు పాగోటి లక్ష్మణరావు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈయన మృతిపై నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, పార్టీ నాయకులు పంగ భావాజీనాయుడు, పాగోటి ప్రభాకర్ తదితరులు సంతాపం తెలియజేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



బావిని పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

పాతపట్నం: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బైదలాపురం పీహెచ్‌సీ వైద్యుడు ఐ.శ్రీధర్ అన్నారు. సవర సిద్దమనుగు గిరిజన గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడా చెత్త చెదారం పేరుకుపోకుండా జాగ్రత్త వహించాలన్నారు. మురుగు కాలువలు, బోర్ల వద్ద పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అలాగే బావులు, బోర్ల వద్ద బ్లీచింగ్‌తో శుభ్రం చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు ధనుపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

హిరమండలం: కల్లట సచివాలయం పరిధిలోని ధనుపురంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఏడు గంటల నుంచి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం జరగనుంది. ఈ విషయాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్ తెలిపారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొనాలని కోరారు.

క్రిష్టాపురంలో..

పొందూరు: క్రిష్టాపురం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్ తెలిపారు. స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొనే ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

రైతులకు అందుబాటులో ఉండాలి



సమీక్ష చేస్తున్న ఏడీఏ రాజగోపాలరావు

సరుబుజ్జిలి: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని వ్యవసాయశాఖ ఏడీఏ బొడ్డేపల్లి రాజగోపాలరావు అన్నారు. సింధువాడ ఆర్బీకేలో సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కౌలు రైతులకు నూతనంగా కార్డులు మంజూరు చేసేందుకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. పీఎం కిసాన్ కోసం రైతుల ఈకేవైసీ పూర్తి చేయాలని సూచించారు. మట్టిన మూనా తనిఖీలు వెంటనే పంపించాలన్నారు. విత్తనాల పంపిణీ తీరుపై అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జి.వి.శివానందమూర్తి, మండల వ్యవసాయాధికారి బొడ్డేపల్లి పద్మనాభం పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

కొత్తూరు: వివిధ సందర్భాల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను కొత్తూరు పోలీసు స్టేషన్ వద్ద శనివారం వేలం వేయనున్నట్టు ఎస్సై గోవింద్ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్ కార్డు జిరాక్స్‌తో హాజరు కావాలన్నారు. వెయ్యి రూపాయలు డిపాజిట్‌గా చెల్లించాలని సూచించారు.

ఉపాధి వేతనదారుల ఫిర్యాదు



ఏపీవో శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేస్తున్న వేతనదారులు

పొందూరు: బురిడి కంచరాం గ్రామంలోని కారి చెరువులో కొన్ని వారాలుగా ఉపాధి పనులు చేస్తున్నప్పటికీ సక్రమంగా మస్తర్లు వేయడం లేదని వేతనదారులు వాపోయారు. ఈ విషయమై ఎంపీడీవో సీపాన హరిహరరావు, ఏపీవో శ్రీనివాసరావుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ పైల రవి అలసత్వమే దీనికి కారణమని ఫిర్యాదులో పేర్కొన్నారు. మస్తర్లు వేయకపోవడంతో వేతనం నష్టపోయే ప్రమాదం ఉందని, అలాగే వేసిన మస్తర్లకు కూడా డబ్బులు రావడం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఒకటిన పంచలింగేశ్వరస్వామి ఆలయ భూముల వేలం

పాతపట్నం: పాతపట్నం పంచలింగేశ్వరస్వామి ఆలయ భూములను జూలై ఒకటో తేదీ ఉదయం పది గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు ఈవో టి.వాసుదేవరావు శుక్రవారం తెలిపారు. 58.22 ఎకరాల వ్యవసాయ భూములను లీజు విధానం ద్వారా సేద్యం చేసుకునేందుకు మూడేళ్ల కౌలు హక్కుల కోసం బహిరంగ వేలం ప్రక్రియను నిర్వహించనున్నామన్నారు. దీంతో 2023–24 నుంచి 2025–26 వరకు కౌలు హక్కుదారుల నుంచి మరింత ఆదాయం సమకూరనుందన్నారు. పాతపట్నం రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 328–1లో 0.28 సెంట్లు, 333–1లో 4.56 ఎకరాలు, 333–2లో 0.13 సెంట్లు, 335లో 3.75 ఎకరాలు, 336లో 46.19 ఎకరాలు, 338–1లో 0.19 సెంట్లు, 338–2లో 2.87 ఎకరాలు, 338–3లో 0.27 సెంట్లను వేలం వేయనున్నామన్నారు. ఆసక్తి గలవారు వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించి ఆలయం వద్ద నిర్వహించే వేలంలో పాల్గొనాలన్నారు.

శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలి

ఆమదాలవలస: విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి మురళీధరరావు అన్నారు. తొగరాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శాస్త్రీయ విజ్ఞానంపై శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజలు, ప్రగతి, స్వావలంబన కోసం సైన్స్ నినాదంతో 35 ఏళ్లుగా జేవీవీ పని చేస్తోందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డేపల్లి జనార్దనరావు, నాయకులు కె.షణ్ముఖరావు, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం జె.స్వప్నప్రియ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పొందూరు: వావిలపల్లిపేట సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్లో 2023–24 విద్యా సంవత్సరానికి 7, 8, 9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకరరావు శుక్రవారం తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల్లోగా దరఖాస్తులను పాఠశాలలో అందజేయాలని సూచించారు. దరఖాస్తు చేసిన విద్యార్థులకు 28న పరీక్ష నిర్వహించి సీట్లు కేటాయిస్తామన్నారు.

సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులు



సంక్షేమాన్ని వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- కణుగులవలసలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ఆమదాలవలస రూరల్: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. కణుగులవలస గ్రామ పంచాయతీ పరిధిలోని సీపాన చంద్రయ్యపేట, కుమ్మరిపేట, కంచరావువానిపేట, వంజంగి పంచాయతీ పరిధి బొమ్మిడాలపేట గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతికపరమైన కారణాలతో అర్హులైన లబ్ధిదారులు సంక్షేమానికి దూరం కాకుండా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరువ చేయడానికి సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ఉందనే విశ్వాసాన్ని ప్రజల్లో నిరంతరం పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అభివృద్ధి, సంక్షేమం తెలియజేయడంతోపాటు సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలను అందించడంతో ప్రజల్లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి గుర్తింపు ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యమని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, సచివాలయాల మండల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాతిన వరహానర్సింహులు, పొన్నాడ కృష్ణారావు, పొన్నాడ రాము, ఏవో మెట్ట మోహనరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చంద్రమౌళి, ఏపీఎం పైడి కూర్మారావు, ఆర్ఐ శిరీష, పంచాయతీ కార్యదర్శి సీపాన హరీష్, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సాగునీటి అవస్థలు లేకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

- మండల సమావేశంలో సభ్యుల విజ్ఞప్తి

నరసన్నపేట: ఖరీఫ్ సీజన్‌లో పంటలకు సాగునీటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, వంశధార షట్టర్లను బాగు చేయాలని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, సర్పంచ్‌లు అవ్వ రవీంద్రనాథ్, మంతిన రాము, పుట్ట ఆదిలక్ష్మి తదితరులు కోరారు. ఏళ్ల గడుస్తున్నా షట్టర్లు మరమ్మతులకు నోచుకోలేదని వాపోయారు. మండలాధ్యక్షుడు మురళి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. నీటిపారుదల శాఖ పనితీరుపై తొలుత చర్చ జరిగింది. సాగునీరు, షట్టర్ల మరమ్మతు విషయమై వంశధార రిజర్వాయర్ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణదాస్ మాట్లాడుతూ.. సాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. షట్టర్ల అత్యవసర మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మండల పరిషత్ నిధులతో షట్టర్లను బాగు చేయడానికి అవకాశం ఉంటే రూ. 3 లక్షల వరకూ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని ఎంపీపీ మురళి హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కాలువల్లో పూడిక తీశామని ఏపీవో యుగంధర్ తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయాధికారిణి కె.సునీత వివరించారు. అర్హులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తున్నామన్నారు. గెడ్డవానిపేట వద్ద వంశధార నదిలో గ్రోయిన్స్ నిర్మించాలని సభ్యులు కోరారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో నరసన్నపేట మండలంలో కార్యకర్తల పోస్టులన్నీ పూర్తిస్థాయిలో భర్తీ చేశామని.. ఇప్పుడు అన్ని కేంద్రాల్లో కార్యకర్తలు ఉన్నారని పీవో నాగమణి తెలిపారు. పాఠశాలల్లో నాడు–నేడు పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఎంఈవోలు శాంతారావు, దాలినాయుడు తెలిపారు. ఎంపీడీవో మధుసూదనరావు జగనన్న సురక్ష కార్యక్రమం విధివిధానాలు వివరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఇంటిముంగిటకే సంక్షేమం



మహిళలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు చేరువవుతున్నాయని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రం పాతపట్నంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, ఆయా పథకాల ద్వారా కుటుంబ సభ్యులు పొందిన లబ్ధిని వివరించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చినట్టు చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతులు వ్యవసాయం చేయటం దండగ అనుకునే రోజుల నుంచి వ్యవసాయం చేస్తే పండుగ అనుకునేలా జగనన్న ప్రభుత్వ సహాయం అందిస్తోందని వివరించారు. గత ప్రభుత్వ పాలనలో విత్తనాలు, ఎరువుల కోసం రోజుల తరబడి మండల కేంద్రాల్లో రైతులు నిరీక్షించేవారని.. జగనన్న వచ్చిన తరువాత ఇంటి వద్దకే వస్తున్నాయన్నారు. పెట్టుబడి రాయితీ ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పార్టీ అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, ఎల్.ఎన్.పేట, హిరమండలం పీఏసీఎస్ అధ్యక్షులు కొల్ల కృష్ణ, ఎ.వి.సురేష్, స్థానిక సర్పంచ్ ముగడ దివాకర్, పార్టీ నాయకులు లోచర్ల మల్లేశ్వరరావు, ముగడ జనార్దన, కొల్ల రాము, ముద్దాడ లక్ష్మణరావు, కొల్ల లక్ష్మునాయుడు, బలగ గోవిందరావు, రెడ్డి సీతారాం, రామ్‌నాథ్ పాణిగ్రహి పాల్గొన్నారు.

నరసింహ, వరాహ అవతారాల్లో జగన్నాథుడు



ఎల్.ఎన్.పేట: నరసింహ అవతారంలో జగన్నాథ స్వామి



సారవకోట: అవలంగిలో కూర్మవతారంలో స్వామివారు



హిరమండలం: నరసింహ అతారంలో జగన్నాథస్వామి



పాతపట్నం: వరహా అతారంలో జగన్నాథుడు

ఎల్.ఎన్.పేట/సారవకోట/హిరమండలం/పాతపట్నం: జగన్నాథస్వామి రథోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. స్వామివారు భక్తులతో ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. ఇందులో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం నరసింహ, వరాహ అవతారాల్లో భక్తులకు జగన్నాథుడు దర్శనం ఇచ్చారు.